తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

-దశలవారీగా పథకాలు అమలు చేస్తాం: ఎమ్మెల్యే పులివర్తి నాని



తిరుపతిరూరల్, ఏప్రిల్4 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలం దుర్గసముద్రం గ్రామ పంచాయతీలో పలు సంక్షేమ, అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పులివర్తి నాని శ్రీకారం చుట్టా రు. శుక్రవారం దుర్గసముద్రంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. మహిళలందరూ ఉచిత కుట్టు మిషన్ శిక్షణను నేర్చుకుని, ఆర్థిక స్వాలంబన సాధించాలని సూచించారు. అనంతరం రైతులకు 50 శాతం సబ్సీడితో కూడిన వ్యవసాయ పనిముట్లను అంద జేసారు. క్రిమిసంహార మందులను పిచికారి చేసుకునే స్ప్రేని 50శాతం రాయితీతో అందిస్తున్నారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అడపారెడ్డిపల్లిలో పశువుల నీటి తొట్టి నిర్మాణానికి భూమి పూజచేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ చంద్రగిరి నియోజక వర్గంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మహిళలకు స్వయం ఉపాధి కింద ఉచిత టైలరింగ్, స్కిల్ డెవలెప్మెంట్ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తు న్నట్లు తెలిపారు. తిరుపతిరూరల్ మండలంలో దుర్గసముద్రం, సాయినగర్, సి.గొల్లపల్లి, బ్రాహ్మణపట్టు, రణధీరపురం గ్రామ పంచాయతీలలో ఉచిత కుట్టుమిషన్ కేంద్రాలను ఏర్పాటు మహిళలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఒక్కో శిక్షణా కేంద్రంలో ఉదయం 60మందికి, సాయంత్రం 60మందికి శిక్షణ ఇచ్చి, శిక్షణ పూర్తయినవారికి సర్టిఫికేట్‌తో పాటు ఉచిత కుట్టుమిషన్‌లు కూడా అందిస్తారని తెలిపారు. తిరుపతిరూరల్ మండలంలో పశువుల దాహార్తిని తీర్చటానికి 63 పశువుల తొట్టిల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఒక్కో తొట్టి నిర్మాణం అంచనా విలువ 33వేల220 రుపాయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి. కార్పోరేషన్ ఈ.డి.శ్రీదేవి, ఎంపిడిఓ రామచంద్ర, ఏఓ మమత, ఏపిఓ జ్యోతి లత, తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి, అలిమినేని మధు, కృష్ణ మూర్తిరెడ్డి, బడి సుధాయాదవ్, దేవర మనోహర్, ఉరివిండి మునిశేఖర్, సురేంద్రరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రవి, మోహన్, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, డి.టి మోహన్‌బాబు, విఆర్వో సుధాకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బిల్లు...ముస్లింలకు వ్యతిరేకం కాదు



రేణిగుంట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : సోము వీర్రాజు ఎమ్మెల్సీగా ఎన్నికై తొలిసారి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వెళుతూ శుక్రవారం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయలో సోము వీర్రాజు విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీగా ఎన్నికైన అనంతరం తొలిసారి తిరుమల శ్రీవారిని, శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకోవడానికి వచ్చామన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొంటామన్నారు. వక్ఫ్ బిల్లు ఆమోదం పొందడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. బిల్లుకు మద్దతు తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదన్నారు. ముస్లింలలో వెనుకబడిన వర్గాలకు బిల్లు వల్ల ప్రాతినిధ్యం లభిస్తుందన్నారు. ఏ వర్గానికి అన్యాయం చేసే ఉద్దేశం బిజెపికి లేదన్నారు. ప్రధానమంత్రి మోడీ, హోంమంత్రి అమిత్‌షా నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. బిల్లు ముస్లిం మహిళలకు మరింత ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. పాస్టర్ ప్రవీణ్‌మృతి పట్ల ప్రభుత్వం దర్యాప్తు వేగవంతం చేస్తుందన్నారు. పాస్టర్ ప్రవీణ్ మృతిపై రాద్ధాంతం చేసి మతాన్ని అడ్డు పెట్టొద్దని హితవు పలికారు. విమానాశ్రయంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ నేతృత్వంలో ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో విమానాశ్రయం చేరుకొని ఘనంగా స్వాగతం పలికారు. ఆయనకు పూలమాలలు సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్, బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, నియోజకవర్గం బిజెపి కోకన్వీనర్ సుబ్రహ్మణ్యం రెడ్డి, బిజెపి యువ నాయకులు రాజా రాయల్, నరేష్ రాయలు పెద్ద సంఖ్యలో బిజెపి కార్యకర్తలు అభిమానులు కోలా మిత్ర బృందం పాల్గొన్నారు.

రైతుల నుండి 74వేల మెట్రిక్ టన్నుల...

# దాన్యం కొనుగోలు చేశాం

- రబీ సీజన్లో కూడా కొనుగోలు చేసేందుకు సన్నాహాలు - దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోకూడదు - రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



రైతులతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

వెంకటగిరి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : రైతుల వద్ద నుండి 74వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి, 154 కోట్ల రూపాయల నగదును రైతుల ఖాతాల్లో జమ చేసామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వెంకటగిరి మండలంలో యాతలూరి గ్రామంలో శుక్రవారం రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, రైతులు పండించిన ప్రతి బస్తాను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యాన్ని కొనిన వెంటనే 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు తెలిపారు. దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోకూడదు అని చెప్పారు. గత ప్రభుత్వాలు రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయకనే చేసినట్లు మోసం చేసిందని తెలిపారు. రైతులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. రైతులకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి రైతు సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు బకాయిలు చెల్లించకుండా పెట్టిన 1674 కోట్ల రూపాయల బకాయిలను కూటమి ప్రభుత్వ చెల్లించడం జరిగిందన్నారు. రైతుల అనుభవాలను, వారి కష్టాలను తెలుసు కోవడానికి యాతలూరు గ్రామానికి రావడం జరిగిందన్నారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వాట్సప్ ద్వారా రైతుల ధాన్యంను కొనుగోలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సాంకేతికతను తీసుకొచ్చిందన్నారు. రైతులు ఇబ్బంది పడకూడదని జిల్లాకు ఐదు లక్షల గోతాల అందజేయడం జరిగిందని, అధికారులు కార్యాలయాల్లో కూర్చోకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సాధక బాధలు తెలుసుకాలన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు గంటల లోపల మిల్లర్లకు అప్పజెప్పి రైతులు సంతోషంగా వుందని రైతులు మంత్రికి వివరించారు. రబీ సీజన్‌లో కూడా దాన్ని కొనుగోలు చేసేందుకు సలహాలు చేస్తున్నట్లు చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధర కూడా కల్పించామని చెప్పారు. గోతాలను కూడా రైతులకు పూర్తిస్థాయిలో ఇచ్చినట్లు తెలిపారు. గ్యాస్ సిలిండర్స్ కూడా ఉచితంగా అందజేసినట్లు చెప్పారు. రెండో విడత కూడా వినియోగదారులు దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. రైతుల వద్ద నుండి పలు సమస్యలను మంత్రి తెలుసుకొని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మంత్రి వెంట తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తహశీల్దార్ రాంబాబు ఏడిఏ నాగార్జునసాగర్, టిడిపి నాయకులు చంద్రమోళి రెడ్డి, ఆనందు, విశ్వనాథం, జంపాల ప్రకాష్, గూడూరు వెంకటేశ్వర్లు, సునీల్ కుమార్, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రూ.150 కోట్లతో ఉపాధి పనులు

- భూగర్భ జలాల పెంపుకు విస్తృతంగా ఇంకుడు గుంతలు
- ఎస్సీ, ఎస్టీ హ్యాబిటేషన్లలో వంద శాతం సిమెంటు రోడ్ల నిర్మాణం
- విలేకరుల సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్



కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరంలో 150 కోట్ల రూపాయల మెటీరియల్ కాంపొనెంట్ పనులు చేపట్టనున్నామని కలెక్టర్ సుమిత్‌కుమార్ వెల్లడించారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో శుక్రవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ విలేకరులతో మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రధానంగా పెద్ద ఎత్తున ఫారం పాండ్ల నిర్మాణాలు, సిమెంటు రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నామన్నారు. 2024-25 ఖరీఫ్ సీజన్‌ను అనుసరించి జిల్లాలో 50 శాతం ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందన్నారు. భూగర్భ జల వనరులు జిల్లాలో 50 శాతం మండలాల్లో తగ్గడం గుర్తించడం జరిగిందన్నారు. డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద ఫారం పాండ్ల నిర్మాణాలు విస్తృతంగా చేపట్టి భూగర్భ జలాల నీటి మట్టం పెంచడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 13 వేల ఫారం పాండ్ల నిర్మాణాలు చేపట్టనున్నా మన్నారు. ఒకొక్క ఫారం పాండ్ నిర్మాణానికి 40నుండి 60 వేల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. ఒక ఫారం పాండ్ ద్వారా ఒక లక్ష లీటర్ల నీటిని నిల్వ చేయడంతో పాటు భూగర్భ జల మట్టం పెంచవచ్చునన్నారు. 2024-25ఆర్థిక సంవత్సరంలో 3,253 ఫారం పాండ్ల నిర్మాణాలను ప్రారంభించి 1,400 ఫారం పాండ్ల నిర్మాణాలను పూర్తి చేడడం జరిగిందన్నారు. అలాగే సిమెంటు రోడ్ల నిర్మాణానికి సంబంధించి 79 కోట్ల రూపాయలతో 1,605 పనులు చేపట్టి ఇప్పటి వరకు 1,326 పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ పనులకు సంబంధించి ఇప్పటి వరకు 25కోట్ల రూపాయల బిల్లుల చెల్లింపులు చేశామన్నారు. చిత్తూరు-వేలూరు రహదారి, పరదరామి-చిత్తూరు రోడ్డులో యాదమరి మండలం కాశిరాళ్ళ రోడ్డు పనులతో పాటు పలమనేరు నియోజకవర్గ పరిధిలో బిటి రోడ్ల నిర్మాణాలు, 25 పాఠశాలల ప్రహరిగోడల నిర్మాణాలు పురోగతిలో వున్నాయన్నారు. చిత్తూరు-పరదరామి రహదారిలో కాశిరాళ్ళ రోడ్డు నిర్మాణంను మే 15వ తేదీలోపు పూర్తి చేయాలని లక్ష్యం విధించడం జరిగిందన్నారు. గత రెండు నెలలుగా బిల్లులు చెల్లింపులు లేకపోవడంతో పనుల్లో జాప్యం జరిగిందని, ప్రస్తుతం కాంట్రాక్టర్‌ను సైతం మార్చడంతో కొత్త కాంట్రాక్టర్ ఈ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నా మన్నారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ కింద 150 కోట్ల రూపాయలతో బిటి రోడ్లు, సిమెంటు రోడ్లు, కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టనున్నామన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఒక ఆట స్థలం వుండాలన్న ఉద్దేశంతో అవసరం మేరకు 8 లక్షల రూపాయలతో ఆట స్థలం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో అభివృద్ధి పనుల మంజూరుకు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల సూచనలు, అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. వర్షాకాలం రానుండటంతో చెరువులకు నీరు చేరే ప్రధాన కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టి వర్షాకాలంలో వర్షపు నీటిని నిల్వ చేసే కార్యక్రమం చేపట్టనున్నామన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ హ్యాబిటేషన్లలో వంద శాతం సిమెంటు రోడ్లు వేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీనగర్ వాసుల రక్షణ 'కంచే' ఏదీ!?

తిరుమల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త ప్రతినిధి: శేషాచలంకొండల్లో తిరుమలపై స్థానికులు నివాసముంటున్న బాలాజీ నగర్ వాసులకు చిరుతపులులు, పాములు, ఎలుగుబంట్లు నుండి రక్షణకు కంచే ఏర్పాటు కలగానే మారింది. వన్యప్రాణుల బారినుండి కాపాడటానికి బాలాజీనగర్‌చుట్టూ కంచే ఏర్పాటుకు గతంలో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. అంతేగాక స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కూడా హామీ ఇచ్చారు. హామీ పదినెలలుగా నెరవేరడంలేదు. తిరుమలకొండపై ఏళ్ళతరబడి స్థిరపడిన... పలు రకాలుగా వ్యాపారాలు చేసుకుంటున్న స్థానికులు సుమారు



ఐదువేల మందివరకు కాపురముంటున్నారు. ఇక్కడ 2వేలవరకు ఇళ్ళు ఉన్నాయి. ఈ ప్రాంతం శేషాచలం కొండలకు ఆనుకునే ఉండటంతో తరచూ చిరుత పులులు, ఎలుగుబంట్లు, విషసర్పాలు స్థానికులుంటున్న ఇళ్ళవద్దకు వచ్చేస్తున్నాయి. సాధారణంగా చిరుతపులులు తరచూ ఇటుగా వస్తుండటంతో స్థానికులు భయపడుతున్నారు. గత ఏడాది చిరుతపులులు సంచరించి స్థానికులను భయపెట్టాయి. చిరుతల బారినుండి కాపాడటానికి, వన్యప్రాణులు బాలాజీనగర్‌లోకి రాకుండా కంచే ఏర్పాటుఅవసరం ఉందనేది స్థానికుల విజ్ఞప్తి చేస్తున్నారు

# నాగఫణిశర్మ తెలుగు జాతి ఆణిముత్యం

-పద్మశ్రీ వరించడం వర్సిటీకి గర్వకారణం -యువతకు ఆయన మార్గదర్శనీయులు
-టీటీడీ అదనపు ఈఓ సీహెచ్ వెంకయ్య చౌదరి
-ఎన్ఎస్ఈయూలో మాడుగల నాగఫణిశర్మకు ఘన సత్కారం




తిరుపతి విద్య, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మను పద్మశ్రీ వరించడం తెలుగుజాతికి గర్వకారణమని, ఆయన తెలుగు ప్రజల ఆణిముత్యమని టీటీడీ అదనపు ఈఓ సీహెచ్ వెంకయ్య చౌదరి కొనియాడారు. జాతీయ సంస్కృత వర్సిటీలో శుక్రవారం ద్విసహస్రావధాని పద్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మను వర్సిటీ అధికారులతో కలసి ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సంస్కృత విద్యాపీఠం పూర్వ విద్యార్థి మాడుగుల నాగఫణి శర్మకు ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ వరించడం అదృష్టమని, ఆయన నేటి యువతకు ఆదర్శనీయులన్నారు. తెలుగు భాషా వ్యాప్తికి ఆయన చేస్తున్న కృషి అభినందనీ యమని, మరిన్ని ఉన్నత స్థానాలను ఆయన అదురోహించాలని ఆకాంక్షించారు. అనంతరం వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆయనకు పద్మశ్రీ వరించడం జాతీయ సంస్కృత వర్సిటీ గర్విస్తోంద న్నారు. వర్సిటీలో ఆయనను సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. అవధాన ప్రక్రియ జ్ఞానానికి మూలమని విద్యార్థులు ఏకసంతాగ్రహులు కావడానికి ఎంతో దోహదం చేస్తుందన్నారు.

**విద్యాపీఠం విద్యార్థిగా గర్వపడుతున్నా...**

జాతీయ సంస్కృత వర్సిటీలో విద్యనభ్యసించడం అదృష్టంగా భావిస్తున్నాని పద్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ అన్నారు. వర్సిటీ తనను సత్కరించడం విద్యాపీఠం విద్యార్థిగా గర్వపడుతునాని తెలిపారు. తెలుగు భాష ఎంతో గొప్పదని, తెలుగు భాషలో ఉన్న జ్ఞానాన్ని ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అవధాన ప్రక్రియ అవధారణ యొక్క మాహాత్మం విద్యార్థులకు వివరించారు. శ్లోక రచన వంటి విషయాలను విద్యార్థులు నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక్ వర్సిటీ వీసీ రాణి సదాశివమూర్తి, విశ్రాంత ఆచార్యులు కొంపెల్ల రామ సూర్యనారాయణ, మాజీ వీసీ రాళ్లపల్లి రామూర్తి, స్విమ్స్ డీన్ అల్లాడి మోహన్, ఎన్ఎస్ యూ రిజిస్ట్రార్ వెంకట నారాయణరావు, అధ్యాపకులు డాక్టర్ నల్లన్న, సత్యనారాయణ, శతావధాని ఉప్పల ధడియం భరత్ శర్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చక్రస్నానంతో... కోదండరాముని బ్రహ్మోత్సవాలు సమాప్తం



తిరుపతి(రవాణ), ఏప్రిల్ 4ప్రభాతవార్త : తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయంలో అత్యంత వైభవంగా జరిగిన కోదండరాముని వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో పరిసమాప్తమయ్యాయి. ఉదయం కోదండరాముని ఉత్సవ మూర్తులను ఆలయం నుండి ఊరేగింపుగా కపిలతీర్థంలోని పుష్కరిణి వద్దకు మంగళవాయిద్యాల నడుమ తీసుకెళ్ళారు. అక్కడ సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి శ్రీరామచంద్రమూర్తి ఉత్సవమూర్తులకు శ్రీసుదర్శన చక్రత్తాళ్వారుకు స్నపనతిరుమంజనం, పుష్కరిణిలో పుణ్యస్నానాలాచరించారు. ఈ చక్రస్నానంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈఓ నాగరత్న, అర్చకులు. భక్తులు పాల్గొన్నారు.

# ఐఐటిలో మహిళలకు అత్యధిక ప్రాధాన్యత

-సమ్మిళత విద్యలో కొత్త పుంతలు : డైరెక్టర్ సత్య నారాయణ




అవార్డులను అందిస్తున్న అతిథి, డైరెక్టర్

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : ఐఐటి పదవ వార్షికోత్సవాల సంబరాలు శుక్రవారం క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ ప్రొఫేసర్ సత్య నారాయణ అధ్యక్షతన జరిగిన సంబరాలకు ముఖ్యఅతిథిగా ఆర్‌వి ఇంజనీరింగ్ కన్సల్టెంటన లిమిటెడ్ వ్యవస్థాపకులు ఆర్‌వి చక్రపాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల్లో సంబరాలు మిన్నుముట్టాయి. విద్యార్థుల ఆటపాటలు, కేరింతలు, నాట్యాలతో క్యాంపస్ దద్దరిల్లింది. విద్యార్థులతో పాటు సిబ్బంది ఉపాధ్యాయులు మమేకమై కొత్త వాతావారణాన్ని కల్పించింది. పదేళ్ళ పాటు సాగిన ప్రస్థానంలో ఎన్నో అవార్డులు, ఎన్నో ఆవిష్కరణలతో దేశంలోని ప్రధాన ఐఐటిల సరసన చేరింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్‌వి చక్రపాణి మాట్లాడుతూ డేటా సైన్స్ ఏఐ పరిశ్రమలలో సంచలనాలు సృష్టిస్తున్నాయని వివరించారు. నిజమైన ఆవిష్కరణలకు పునాదులు వేసిన కోర్ ఇంజనీరింగ్ విభాగాలు సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇతర సంప్రదాయ శాఖల్లో బలమైన ప్రాథమికాంశాల్లేకుండా ఈ కొత్త యువ సాధనాలు వాటి మూలాలు కొల్పోతాయ న్నారు. కోర్ ఇంజనీరింగ్‌లో ఈ మూలలను లోతుగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఎందుకంటే అక్కడే నిజమైన శాశ్వత ప్రభావం ప్రారంభం అవుతుందన్నారు. ఐఐటికి గర్వంగా విద్యార్థులకు వారి అత్యుత్తమ విద్యా తీరు అంకిత భావానికిమెరిట్ అవార్డులను అందజేసింది. ఐఐటి తిరుపతి వృద్ధికి ఆదర్శప్రాయమైన సేవ నిబద్ధత మరియు సహకారిన్ని గుర్తించి స్టాఫ్ ఎక్సలెన్సి అవార్డులను అందజేసారు.

**మహిళలకు ప్రాధాన్యత:**

గత పదేళ్ళలో తిరుపతి ఐఐటి జాతీయ ప్రాముఖ్యత కల్గిన ప్రముఖ సంస్థగా అభివృద్ధి చెందిందని డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు. బహుళ బిభాగాల్లో అండర్ గ్రాడ్యుయేట్ పోస్టు గ్రాడ్యుయేట్ డాక్టోరల్ కార్యక్రమాలను అందిస్తుందన్నారు. ప్రస్తుత విద్యార్థుల సంఖ్య 1667. ఐఐటిల్లో ఇది అత్యధిక శాతం అన్నారు. ఇక్కడ మహిళ విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నామనటానికి 27శాతం ఉన్నారన్నారు. అధ్యాపకులు 1266 పరిశోధనా పత్రాలను ప్రచురించారన్నారు. రూ.186కోట్లకు పైగా విలువ కల్గిన 203 స్పాన్సర్ చేసిన ప్రాజెక్టులకు నాయకత్వం వహించారని సత్యనారాయణ వివరించారు. వ్యూహాత్మక భాగస్వామ్యాల్లో టెక్సస్(యుయస్ఏ)కాల్‌గరి విశ్వవిద్యాలయం (కెనడా) మరియు భారత నౌకాదళం ఎన్‌హెచ్ఐఏ వంటి కీలక దేశీయ సంస్థల్లో 50పైగా ప్రపంచ సంస్థలతో అవగాహన ఒప్పందాలున్నాయన్నారు. ఈ మైలు రాయి మన అచంచలమైన శ్రేష్ఠత సాధన మన సమాజ అంకిత భావం అన్నారు.

**అవార్డుల ప్రధానం:**

ఈ సందర్భంగా విద్యార్థులు 27మందికి వివిధ అవార్డులను అందించారు. కాగా సిబ్బందికి అవార్డులు అందించారు. ఎఆర్‌లో రమేష్, సెక్షన్ ఆఫీసర్ విజయ, జెటిఎస్‌లో ఇషాక్ అలి ఖాన్, సీనియన్ టెక్నికల్ సూపరింటండెంట్ సెంధిల్‌లకు అవార్డులు అందించారు.

# రాబోవు రోజుల్లో... పది ఎకరాల్లో వ్యవసాయం చేస్తా!

శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : మేము రైతులం, వందల ఎకరాల్లో వ్యవసాయం ఉంది, రాబోవు రోజుల్లో తానే స్వయంగా పది ఎకరాల్లో వ్యవసాయం చేస్తానని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వ్యవసాయశాఖ ప్రభుత్వం అందించిన 'వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2024-25 ద్వారా సబ్సిడి ద్వారా పనిముట్లను రైతులకు అందించే కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన రైతుల నుద్దేశించి మాట్లాడుతూ గత ప్రభుత్వం హాయంలో ఐదేళ్ళ పాటు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందుకోలేదన్నారు. కనీసం సబ్సిడీ రుణాలు కాని పనిముట్లు ఇవ్వలేదని అయితే తమ ప్రభుత్వం పార్టీలు, వ్యక్తులతో ప్రమేయం లేకుండా సహాయ సహకారాలు అందస్తుందన్నారు. కక్షసాధింపు మా నాయకుడు నారా చంద్రబాబునాయుడు అభిమతం కాదన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతుల పెట్టుబడులతో ఏర్పాటు చేసిన ఎపి సీడ్స్‌ను కూడా తనఖా పెట్టారు. నేడు కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి తమ వంతు సహాయ సహకారాలను అందించటమే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచికూడా సహాయాన్ని అందిస్తుందని తెలిపారు.

రైతులకు సబ్సీడి పని ముట్లు:

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని రైతులకు కేబుల్‌ప్లేట్లు, ఆఫ్‌కేజీ విల్స్ 87, స్ప్రేయర్లు 71, ఓటోవేటర్‌లు మూడు, బ్రెష్‌కట్టర్లు 3 మొత్తం 164 పనిముట్లను అందజేసారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మార్కెటింగ్ కమిటి ఛైర్మెన్ చెంచయ్యనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కామేష్‌యాదవ్, తాటిపర్తి ఈశ్వర్‌రెడ్డి, బత్తిరెడ్డి, గాలి మురళీనాయుడు, మాజీ పాలసరఫరాసంఘం అధ్యక్షులు రావిళ్ళ మునిరాజనాయుడు, ఎడిఇ రమేష్‌రెడ్డి, ఎఓ సుధాకర్‌రెడ్డి, ఎంపిడిఓ రఫీఖాన్, ఎంఇఓ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట విమానాశ్రయం...

# భద్రతపై ఎస్పీతో కలెక్టర్ సమీక్ష

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : రేణిగుంట విమానాశ్రయం నందు ప్రముఖుల పర్యటనల నేపథ్యంలో చేపట్టాల్సిన పలు చర్యలపై, విమానాశ్రయం పరిధిలో భద్రతా చర్యలపై తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజుతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు విమానాశ్రయ అధికారులు, రెవెన్యూ, పోలీస్ సీఐఎస్ఎఫ్ తదితర అధికారులతో సమీక్ష నిర్వహించి వీఐపీ లాంజ్, పార్కింగ్, సెక్యూరిటీ తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ భూమినాథన్, సీఎస్‌వో రాజేంద్ర ప్రసాద్, సీఐఎస్ఎఫ్ అధికారి బహుదూర్, అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, ఆర్డీవో శ్రీకాళహస్తి భానుప్రకాష్‌రెడ్డి, డీఎస్పీ శ్రీలత, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఎస్పీతో సమీక్షిస్తున్న కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

## 13న అంబేద్కర్ గురుకుల విద్యాలయ ప్రవేశ పరీక్ష

**చిత్తూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాల యాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, జూనియర్ ఇంటర్మీ డియేట్ ఇంగ్లీషు మాధ్యమం ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 14వ తేదీ జరుగుతుందని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయ అధికారి ఎం.ఇ గీత ఓ ప్రకటనలో తెలిపారు. ఇది వరకు ఈ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 6వ తేదీ జరుగుతుందని ప్రకటించడం జరిగిందని, ప్రస్తుతం పరీక్ష తేదీని మార్చడం జరిగిందన్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న లారీ సీజ్

గుడిపాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



చిత్తూరు పరిసర ప్రాంతాల్లో వున్న ఇసుక రీచ్‌ల నుండి తమిళనాడుకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఒక లారీని సీజ్ చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు గుడిపాల ఎస్ఐ రామ్మోహన్ వెల్లడించారు. ఎస్ఐ రామ్మోహన్ వెల్లడించిన వివరాల మేరకు చిత్తూరు- వేలూరు జాతీయ రహదారి గొల్లమడుగు చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా చిత్తూరు నుండి తమిళనాడు రాష్ట్రానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ రావడంతో ఆ లారీని పరిశీలించి సీజ్ చేయడం జరిగిందన్నారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన రాజు(43), రాము(45), శరవణ(45)లను ఈ కేసులో అరెస్టు చేసి కేసు నమోదు చేశామన్నారు. ఇసుక అక్రమంగా తరలిస్తే పోలీసులు ఉక్కుపాదం మోపుతారని, అక్రమ ఇసుక రవాణా నిలుపుదల చేసుకోవాలని ఆయన హెచ్చరించారు.

## పక్కాగా ఫ్రైడే-డ్రైడే

**– జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వేణుగోపాల్**

గుడిపాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



క్షేత్ర స్థాయిలో ప్రతి శుక్రవారం ప్రతి ఒక్కరు పక్కాగా ఫ్రైడే డ్రైడేను పాటించాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వేణుగోపాల్ పేర్కొన్నారు. గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శుక్రవారం తనిఖీ చేసిన జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వేణుగోపాల్ గుడిపాల మండల పరిధిలో ఫైలేరియాతో బాధపడుతున్న 47 మందికి ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కాగా వారంలో ఒక రోజు డ్రై డేను ప్రతి ఒక్కరు పాటిస్తే దోమలను కట్టడి చేయవచ్చునన్నారు గుడిపాల పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ సంధ్య, శివసుబ్రమణ్యంలు, సబ్ యూనిట్ ఆఫీసర్ విజయ తదితరులు పాల్గొన్నారు.

## సిఎన్ఆర్ పాఠశాలలో సైన్స్ విజ్ఞాన ప్రదర్శన

**గుడిపాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** స్థానిక సిఎన్ఆర్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులతో సైన్స్ విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధులుగా మండల విద్యాశాఖ అధికారి గణపతి, హసన్‌భాషాలు హాజరై విద్యార్థులు రూపొందించిన సైన్స్ పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ టీచర్ నౌషాద్, మెడికల్ ఆఫీసర్ సంధ్య, బొమ్మసముద్రం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శరత్‌చంద్ర, పాఠశాల కరెస్పాండెంట్ లోకేష్, జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్, సిఎన్ఆర్ స్కూల్ హెచ్ఎం సుధా, రోబోటిక్ ట్రైనర్ దీప, ఎన్ఎస్ఎస్ అధికారి అర్జున్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆస్తి పన్నులో 5 శాతం రాయితీ

**చిత్తూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** చిత్తూరు నగర పాలకసంస్థకు సంబంధించి 2025-26 ఆర్థిక సంవత్సరానికి ముందస్తుగా ఆస్తి పన్ను చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించి పన్ను మొత్తంను ముందస్తుగా ఏకమొత్తంగా ఏప్రిల్ 30వ తేదీలోపు చెల్లించిన వారికి 5శాతం రాయితీ లభిస్తుందన్నారు. ఈ నెలాఖరులోపు ఆస్తి పన్ను చెల్లించి అసలులో ఐదు శాతం రాయితీ పొందాలని ఆయన కోరారు. పన్నులను నగర పాలకసంస్థ కార్యాలయంలోని పుర సేవ కౌంటర్ లేదా వార్డు సచివాలయాల్లో చెల్లించవచ్చునన్నారు.

## పూర్ణాహుతితో ముగిసిన ధ్వజస్తంభం సంప్రోక్షణ

వడమాలపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో శుక్రవారం ధ్వజస్తంభం సంప్రోక్షణ పూర్ణాహుతితో శాస్త్రోక్తంగా ముగిశాయి. ఆలయ ప్రధాన అర్చకులు సూర్యకుమారాచార్యులు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 7 గంటలకు స్వామివార్లకు అభిషేకం అర్చన, అలంకరణ జరిగింది. 9.30 గంటలకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. 10.30 వరకు మహా పూర్ణాహుతి కుంభ ప్రోక్షణ శాస్త్రోక్తంగా జరిగింది. అర్చక బహుమానంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, ఆలయ అధికారి శివకుమార్, జూనియర్ అసిస్టెంట్ బాలాజీ, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ కోచింగ్ సర్టిఫికేట్ కోర్సుకు ఆన్‌లైన్ దరఖాస్తులు

తిరుపతి క్రీడ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :

నేతాజీ సుభాష్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ పాటియాల వారు ఆరు వారాల స్పోర్ట్స్ కోచింగ్ సర్టిఫికేట్ కోర్సులో చేరేందుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి సయ్యద్ సాహెబ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూతూ మే 6వ తేది నుండి జూలై 2వ తేది వరకు శిక్షణ జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు వెబ్‌సైట్‌ను పరిశీలించాలన్నారు. దరఖాస్తులకు చివరి తేది ఈ నెల 14వ తేది సోమవారంలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి సయ్యద్ సాహెబ్ తెలిపారు.

## పారిశుద్ధ్య చర్యలపై ఆకస్మిక తనిఖీ

చౌడేపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :



ఇఒఆర్డీ కృష్ణవేణి మండలంలోని పలు ప్రాంతాల్లో చేపడుతున్న పారిశుద్ధ్య చర్యలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. లద్దిగం, పెద్దయల్లకుంట్ల పంచాయతీ గ్రామాలను ఆమె సందర్శించారు. ప్రతి ఇంటికీ వెళ్ళి పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించి, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. తడి, పొడిచెత్తలను వేరు చేసి చెత్త నుంచి సంపదను సృష్టించే కేంద్రాలకు తరలించాలన్నారు. అనంతరం మంచినీటి క్లోరినేషన్, తాగునీటి సరఫరా, చెత్త సేకరణపై కార్యదర్శులతో సమీక్షించారు. ఆయా పంచాయతీలకు చెందిన కార్యదర్శులు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## నాటుసారా విక్రయిస్తున్న మహిళపై కేసు

చౌడేపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



అక్రమంగా నాటుసారా విక్రయిస్తున్న మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు... మండలంలోని దుర్గసముద్రం పంచాయతీ కేతనపల్లిలో నాటుసారా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారమొచ్చింది. వెంటనే వెళ్ళి గ్రామంలో దాడులు నిర్వహించారు. ఈ దాడిలో అదే గ్రామానికి చెందిన నాగజ్యోతి, శివకుమార్ దంపతులు ఇంటి ముందు నాటుసారా విక్రస్తున్నారు. వారిని అదుపులోకి తీసుకొని 5లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు. కాగా శివకుమార్ పరారీలో వున్నట్లు ఆయన తెలిపారు.

## వైష్ణవీమాతా ఆలయానికి పోటెత్తిన భక్తజనం



పుదిపట్ల(చౌడేపల్లి), ఏప్రిల్ 3 ప్రభాతవార్త::

పుదిపట్ల వైష్ణవీమాతా ఆలయానికి శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉగాది తర్వాత వచ్చిన కొత్త శుక్రవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకొన్నారు. ఆలయ ప్రధానార్చకురాలు శ్రావణి అమ్మవారికి అభిషేకాలు, అలంకరణలు గావించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు నిర్మాణకర్త వినోద్‌కుమార్‌రెడ్డి పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

## గణనాధుని దర్శించుకున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవి చీమలపాటి శుక్రవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారి వెంట ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, ఐరాల తహశీల్దార్ మహేష్‌కుమార్, స్థానిక ఎస్సై ధరణీధరలతో పాటు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడ్డ జింక

ఐరాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



తాగునీటి కోసం అడవి నుండి వచ్చి ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడిన జింకను అటవీ శాఖ అధికారులు కాపాడి అడవిలో వదిలిపెట్టిన సంఘటన మండలంలోని గోవిందరెడ్డిపల్లె వద్ద శుక్రవారం జరిగింది. వివరాలిలావున్నాయి. మండలంలోని గోవిందరెడిపల్లె గ్రామం అటవీ సరిహద్దు గ్రామంగా వుంది. తాగునీటి కోసం ఓ జింక సమీపంలోని అదవి నుండి వచ్చి రంజిత్‌రెడ్డి వ్యవసాయ బావిలో ప్రమాదశాత్తు పడిపోయింది. ఈవిషయాన్ని రైతు శుక్రవారం ఉదయం గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈమేరకు డీఆర్ఓ రాకేష్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది వ్యవసాయ బావినుండి జింకను సురక్షితంగా రక్షించి అడవిలో వదిలి పెట్టారు.

## అత్యంత వైభవంగా అర్జున్ తపస్మాన్

కల్లూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



పులిచెర్ల మండలం కల్లూరులో జరుగుతున్న మహా భారత యజ్ఞంలో భాగంగా శుక్రవారం అర్జున్ తప స్మాన్ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహిం చారు. మహాభారత యజ్ఞంలో అర్జున్ తపస్మాన్ ఘట్టం కీలకమైనది. నాటక పాత్రధారులు అర్జున్ తప స్మాన్ ఘట్టాన్ని అత్యంత సమర్థవంతంగా నిర్వహించి ప్రేక్షకులకు కనువిందు చేశారు. అర్జున్ తపస్మాన్ తిలకించడానికి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ తరలింపులో ఉద్రిక్తత

**సదుం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అమ్మగారిపల్లి పంచాయతీ కలకటవారిపల్లెలో అంబేద్కర్ విగ్రహ తరలింపు పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వివరాల్లోకి వెళితే కలకటవారిపల్లెకు చెందిన ఎర్రయ్య అనే వ్యక్తి కలకటవారిపల్లె సదుం మార్గంలో ఊరి దగ్గరలో రామాలయం ఎదురుగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం ఆలయం వద్ద కాకుండా మరోచోటికి తరలించాలని గ్రామంలోని కొంతమంది అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీంతో శుక్రవారం పుంగనూరు సిఐ రాంభూపాల్, ఎస్సై షేక్షావలి, తహశీల్దార్ మారుహుస్సేన్‌లు అక్కడికి వెళ్లి అంబేద్కర్ విగ్రహాన్ని ఎదురుగా కొత్తగా నిర్మించిన దిమ్మపైకి తరలించేందుకు ప్రయత్నాలు చేశారు. దీంతో గ్రామంలో కొంతమంది విగ్రహాన్ని అక్కడే ఉంచాలని తరలించవద్దని అడ్డుకున్నారు. దీనిపై మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమలా సుదర్శనం పత్రికా ప్రకటన విడుదల చేస్తూ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎక్కడ తొలగించారో తిరిగి యధా స్థానంలో నిలబెట్టాలన్నారు.



# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

**– జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్**

వెదురుకుప్పం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ ఎద్దేవా చేశారు. మండల కేంద్రంలో ఆయన శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగంలోని నిబంధనలను నీరుగార్చే విధంగా, మైనారిటీలను కించపరిచేలా ఉందని విమర్శించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకికవాదంకు విరుద్ధంగా ఉందన్నారు. ఈ మండల ఆ పార్టీ అధ్యక్షులు కందుకూరి హుమేష్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో మహాభారత ఉత్సవాలు

**– నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు**

వెదురుకుప్పం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



హైందవ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఇతిహాసగాధలను తెలియాజేసే మహాభారత ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకుందామని ఎస్ఐ వెంకటసుబ్బయ్య చూచిం చారు. పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం మహాభారత ఆలయ ధర్మకర్తలు, కార్యనిర్వహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో చవటగుంట, మొరవ, చెంచుగుడి, పచ్చికాపల్లం, నల్లవెంగనపల్లె, జక్కదొన ఆరు ప్రాంతాలలో ప్రతి ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు వార్షిక ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితి అన్నారు. భక్తిశ్రద్ధలతో జరుపుకుకోనే ఉత్సవాలలో వివాదాలు, సమస్యలు ఉత్పన్నం కాకుండ జరుపు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చవటగుంట మహాభారత ధర్మకర్త పేట రాధాకృష్ణారెడ్డి, మొరవ మహాభారత ధర్మకర్త తారక్‌రెడ్డి, చెంచుగుడి మహాభారత ధర్మకర్త వెంకటరామారెడ్డి, పచ్చికాపల్లం మహాభారత ధర్మకర్త బొజ్జా రెడ్డి, నల్లవెంగనపల్లె మహాభారత ధర్మకర్త వెంకటేష్ నాయుడు, జక్కదొన మహాభారత ధర్మకర్త మాధవ నాయుడు, కార్యనిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పచ్చికాపల్లం మహాభారత శ్రీకారం కొడోత్సవం

వెదురుకుప్పం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



పచ్చికాపల్లం మహాభారత వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా శుక్రవారం శ్రీకారం కొడి ఉత్సవంతో అంకురార్పణ చేశారు. మండలంలోని పచ్చికాపల్లం శ్రీకృష్ణ ద్రౌపది సమేత ధర్మరాజుల ఆలయం వద్ద పురోహితులు ఆధ్వర్యంలో పంచపాండవుల, అమ్మ వారి మూలవిరాట్, ఉత్సవ మూర్తులకు వివిధ అభిషే కాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టువస్త్రాలు, ఆభరణాలు, పూలతో అలంకరించి వేదమంత్రాలు, మంగళవాద్యాలు నడుమ పూజలు నిర్వహిం చారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. దైవ దర్శనం కల్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉత్సవమూర్తులను ఊరేగింపుకు తీసుకువెళ్ళడం జరిగింది. మహాభారత సంబంధిత గ్రామాల్లో ఊరేగింపు జరుగుతుందని ధర్మకర్త తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహకులు బొజ్జారెడ్డి, నరేష్‌రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ట్యాంకరుతో నీటి సరఫరా

కుప్పం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



మండలంలోని చెక్కునత్తం పంచాయతీ రామాపురం, కొత్తూరు గ్రామాల్లో ప్రజలు మంచినీటి సమస్యను ఎదుర్కొం టున్నారు. ఈనేపథ్యంలో సిఎం చంద్రబాబు నాయుడు, పార్టీ నియోజకవర్గ పెద్దల ఆదేశాలతో ఈ రెండు గ్రామాల్లో శుక్రవారం ట్యాంకర్లతో మంచినీటి సరఫరాను ప్రారంభించారు. కార్యక్రమంలో పంచా యతీ పార్టీ అధ్యక్షుడు మునిరత్నం, బూత్ ఇన్‌చార్జ్ బీరప్ప, బిఎల్ఎ రామప్ప పాల్గొన్నారు. ఈసంద ర్భంగా గ్రామస్తులు సిఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెదేపాతో సంబంధం లేదు

కుప్పం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:

మండలంలోని కంగుంది పంచాయతీ గిడ్డేగానిపెంటలో ఓ బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడ్డ రమేష్ (30) అనే వ్యక్తికి తెలుగుదేశం పార్టీతో ఎలాంటి సంబంధం లేదని మండల టిడిపి అధ్యక్షుడు మల్లానూరు ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఈ సంఘటనలో నిందితుడైన రమేష్ స్థానికంగా ఏ పదవుల్లో లేడన్నారు. రమేష్ తెదేపా వ్యక్తి అని ఓ పత్రికలో (వార్తకాదు) ప్రచురితమైందని అది నిజ ం కాదన్నారు. సదరు సంఘటనపై స్థానిక తమ తెలుగుదేశం పార్టీకి చెందిన సర్పంచ్ వెంటనే స్పందించి బాలికకు తగు న్యాయం చేయాలని నిందితుడిపై కలసి తగు చర్యలు చేపట్టాలని పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాల దిశగా ఎదగాలి

కుప్పం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :




విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాల దిశగా అడుగులు వేయాలని వికాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ మంజునాథ్‌బాబు, వికాస్ పబ్లిక్ స్కూల్ ఇన్‌చార్జ్ రమేష్ సూచించారు. శుక్రవారం స్థానిక వికాస్ పాఠశాల ఆవరణలో పాఠశాల 27వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రుల ఆశయసాధనకు క ృషి చేయాలన్నారు. ముఖ్యఅతిథులుగా హాజరైన బాలికల హైస్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరబాబు, వికాస్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం మాట్లాడుతూ విద్యార్థులకు వికాస్ సంస్థల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో వికాస్ స్కూల్ ప్రిన్సిపాల్ వీణ, ఉపాధ్యాయులు విజయ తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ ఆధ్వర్యంలో... ఆశ వర్కర్ల సమీక్ష సమావేశం

కేవీబీ పురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



ఆశ వర్కర్లకు పని భారం తగ్గించాలని నాగలాపురం నాగరాజు పేర్కొన్నారు. కేవీబీపురం మండల కేంద్రంలో ఆశ వర్కర్లతో సమావేశాన్ని నాగలాపురం నాగరాజు ఏర్పాటు చేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కొత్త యాప్‌లు పెట్టి పని భారాన్ని ఎక్కువ చేస్తున్నారని, దీనికి తోడు గర్భవతులను ప్రభుత్వ ఆస్పత్రులకు తీసుకుపోవడానికి రాత్రి, పగలు తేడా లేకుండా శ్రమిస్తున్న వారికి బస్సు చార్జీలు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇకనైనా ప్రభుత్వం ఆశ వర్కర్ల సేవలను గుర్తించి వారు రానుపోను చార్జీలు ప్రభుత్వం ఇవ్వాలని ఆశ వర్కర్లకు రికార్డు వర్క్‌ను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, యూనియన్ కార్యదర్శి రాజేశ్వరి, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కవిత, కార్యదర్శి లక్ష్మి, కేవీబీ పురం మండల అధ్యక్షురాలు సరళ, కోవనూరుకార్యదర్శి సుజాత, మునెమ్మ, పద్మ, దీప, శారద, ఎల్లమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా డి.ఎస్.గణేష్

పుత్తూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



పుత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు డి.ఎస్.గణేష్‌ను నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఆయన పుత్తూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా పని చేశారు. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర వాణిజ్య శాఖ ఉపాధ్యక్షుడిగా సేవలు అందిస్తున్నారు. గత 30 ఏళ్లుగా గణేష్ దివంగత గాలి ముద్దుకృష్ణమనాయుడు అనుచరుడిగా నమ్మకంగా ఉన్నారు. ఆ మేరకు ఆయన తనయుడు ప్రస్తుత ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి సిఫార్సు చేశారు.

## తుఫాన్ సెంటర్‌లో ఓపెన్ బూజింగ్

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త




జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు పట్టణంలోని తుఫాన్ సెంటర్‌కు సమీపంలోని నీలకంఠేశ్వర స్వామి ఆలయం ముందు ప్రాంతంలో ఓపెన్ బూజింగ్ జరుగుతున్నట్లు గుర్తించిన అర్బన్ సిఐ గోపి అక్కడకు చేరుకుని పరిశీలించడంతో పాటు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఇక్కడ పోలీసు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు ఈ ప్రాంతంలో ఎలాంటి చట్టవ్యతిరేఖ కార్యకలాపాలు నిర్వహించినా పోలీసులు అదుపులోకి తీసుకుంటామని ఇక్కడ విజిబుల్ పోలీసింగ్ ఏర్పాటు చేశామన్నారు.

## తంగేళ్ళపాళెం తిప్పల వద్ద కారు ప్రమాదం

తొట్టంబేడు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



మండలంలోని తంగేళ్ళపాళెం తిప్పల వద్ద కారు ప్రమాదం జరిగినట్లు సిఐ తిమ్మయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు చెన్నైకు వెళ్తుండడంతో ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేయబోయిన కారు డ్రైవర్ ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహాన్ని ఢీకొనడంతో ఇందులో ప్రయాణిస్తున్న వ్యక్తి రెండు కాళ్ళు విరిగినట్లు సిఐ తెలిపారు. అయితే కారులో ఉన్న డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని తీవ్రంగా గాయపడిన వ్యక్తిని హుటాహుటిన ఏరియా ఆస్పత్రికి తరలించి ప్రాధమిక చికిత్స అనంతరం తిరుపతి రుయాకు తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు సిఐ తిమ్మయ్య తెలిపారు.

## జాతీయ స్థాయి సైన్సు పోటీల్లో...

**విక్రం నెక్స్‌జెన్ విద్యార్థుల ప్రతిభ**

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



విక్రం నెక్స్‌జెన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి సైన్సు టాలెంట్ సెర్చ్ మరియు యునిఫైడ్ ఇంటర్నే షనల్ మాధమ్యాటిక్స్ ఒలింపియాడ్ 2024-25 సంవత్సరానికి నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్షల్లో పలు ర్యాంకులు సాధించినట్లు విక్రం విద్యాసంస్థల డైరెక్టర్ డా.జి.చంద్రశేఖర్, కరస్పాండెంట్ కె.మునిలక్ష్మి, ప్రిన్సిపల్ ఉమాదేవిలు తెలిపారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ జాతీయ స్థాయి పరీక్షల్లో పలు ర్యాంకులు సాధించడం జరిగిందని వీరిలో 23మందికి బంగారు పతకాలు, 5మంది విద్యార్థులు నగదు బహుమతిని, 12మంది చందాదారులుగా, ఆరు గురుకి పుస్తక బహుమతులు లభించాయన్నారు. మరియు క్యాష్ అవార్డులు ఇలా ఆరు పలు అవార్డులు మూడో తరగతి నుంచి 8వ తరగతి వరకు సొంతం చేసుకున్నారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను డైరెక్టర్ డా.జి.చంద్రశేఖర్, కరస్పాండెంట్ కె.మునిలక్ష్మి, ప్రిన్సిపల్ ఉమాదేవి, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## నరసింహయాదవ్‌కు సత్కారం

***శ్రీకాళహస్తిరూరల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :*** రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారంచేసిన నరసింహయాదవ్‌ను రాష్ట్ర అధికార పార్టీప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని యాదవులను ఆర్ధికంగా అభివృద్ధిలోకి తీసుకురావాలని గురవారెడ్డి నరసింహయాదవ్‌ను కోరారు.



## శారీరక సౌష్టవానికి పిట్‌నెస్ క్లబ్ ఎంతో అవసరం

-మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



శారీరక సౌష్టవానికి వ్యాయమం ఎంతో అవసరమని అందుకు యువకులు ముందుకు రావటం అభినందనీయమని మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. శుక్రవారం జయరామారావు వీధిలోని పవార్ కాంప్లేక్స్‌లో శివా అనే యువకుడు ది స్ట్రేంత్ క్లబ్ జిమ్‌ను ఏర్పాటు చేసారు. ఈ జిమ్‌ను మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, భవన యజమానులు ముకుందరావు జె.పవార్, జనార్ధన్‌రావు జె.పవార్, శ్రీకాళహస్తీశ్వ రాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించారు. పట్టణ యువకులకు ఇదో మంచి అవకాశం అని మాజీ శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి అన్నారు. ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదన్నారు. యువకులు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటే వారి ఆలోచనలు కూడా అలాగే ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మైనారిటి నియోజకవర్గ నాయకుడు పఠాన్ ఫరీధ్‌ఖాన్, మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమునస్వామి రాయల్, మాజీ కౌన్సిలర్లు ఉత్తరాది శరవణ కుమార్, కంఠా ఉదయ్‌కుమార్, శ్రీవారి సురేష్, పగడాల రాజు, వెంకటేశ్వర్లు,పెరుమాళ్, ఫజల్, అస్లం, ఫయాజ్, మునికుమార్, జై కృష్ణారెడ్డి, పాండు, సతీష్, సూరి తదితరులు పాల్గొన్నారు.

## కోలా ఆనంద్‌ను సత్కరించిన పొట్టి కుటుంబం

శ్రీకాళహస్తి,ఏప్రిల్, 4 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలోని జయరామారావు వీధిలోని ఓ జిమ్ ఏర్పాటు కార్యక్రమాలకు హాజరైన బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ సమీపంలోని అయ్యప్ప జనరల్ స్టోర్స్ యజమాని పొట్టి చంద్రగుప్తాను పలకరించారు. ఈ సందర్భంగా వారి కుటుంబం కోలా ఆనంద్‌ను సత్కరించారు. పట్టణంలోని ప్రతి ఒక్కరితో కలగొలుపుగా వ్యవహారించే కోలా ఆనంద్‌కుమార్ పిలిస్తే పలికే నాయకుడుగా మంచి పేరుంది. ఈ నేపధ్యంలో ఆయనను సత్కరించారు. చంద్రగుప్తా, రాజ, పొట్టి యువ పాల్గొన్నారు.

## వడదెబ్బపై విద్యార్థులకు అవగాహన

శ్రీకాళహస్తిరూరల్,ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తి మండలం వాంపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎంపేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర డాక్టర్లు విద్యార్థులకు వడదెబ్బను ఎదుర్కోవటం ఎలా అనే అంశంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుధీర్‌కుమార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కిరణ్‌కుమార్ ఆరోగ్య విషయాలపై విద్యార్థులకు వివరించారు. వేసవి రోజు రోజుకు పెరుగుతున్న దృష్ట్యా ఎండలతో ఉష్ణోగత పెరుగుతుందన్నారు. దీంతో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. పనులు ఉంటే ఉదయం 11 గంటల లోపే చూసుకోవాలని సూచించారు. ఒక వేళ బయటకు వెళ్ళాల్సి వస్తే గొడుగు పట్టుకొని టోపి ధరించితలకు రక్షణగా పాగా ధరించాలని వివరించారు. మంచినీళ్ళు బాగా తీసుకోవాలని, ఉప్పు బాగా కలిపిన మజ్జిగను తీసుకోవాలని వివరించారు. ఓఆర్‌ఎస్ ద్రావణం బాగా తీసుకోవాలని శాఖాహారాన్ని తీసుకోవాలని సూచించారు. పుచ్ఛకాయలు, దోసకాయల వంటి శరీరానికి చలువ చేసే పండ్లు తీసుకోవాలని పలుచటి కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు. లక్షణాలకు సంబందించి వివరిస్తూ నీరసం, కళ్ళు తిరగటం, తలనొప్పి వాంతులు అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పురుషోత్తం రాజు, ప్రధానోపాధ్యాయులు కె.మధుమోహన్,,ఎన్‌జ్యోతి ఎస్ సారికా బేగం తదితరులు పాల్గొన్నారు.

## నరసింహయాదవ్‌కు సన్మానం

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమించిన గొల్ల నరసింహయాదవ్ జిల్లాకు వచ్చిన సందర్భంగా శ్రీకాళహస్తికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుమ్మడి పూడి దశరథాచ్చారి సారథ్యంలో ఘనంగా సత్కరించారు. ఆయనకు శ్రీకాళహస్తీశ్వరుని తీర్థ ప్రసాదాలు అందించి దుశ్శాలువతో సత్కరించారు. యాదవులతోపాటు బిసిలను ఆదుకొనుటకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో వజ్రం కిషోర్, చింతగింజల సునీల్‌లుపాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి రోజా



విజయపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: మండలంలో శుక్రవారం మాజీమంత్రి రోజా పలువురు బాధితులను పరామర్శించారు. ఇందులో భాగంగా ఇళ్ళత్తూరు గ్రామంలో గత వారం రాత్రి మృతి చెందిన సర్పంచ్ దీప్తి చిత్రపటానికి పూలమాల వేసి గోపిరాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే బ్యాంకు సుబ్రహ్మణ్యం కుమార్తె ఇటీవల మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ మండల అధ్యక్షుడు గోపిరాజు బావమరిది పిల్లల కేశఖండన కార్యక్రమంలో పాల్గన్నారు. అనంతరం పాతార్కాడు గ్రామంలో డి.సుధాకర్‌రాజు ఇంటికి వెళ్లి వారిని రోజా పరామర్శించారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు శివరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ గోవర్ధన్‌నాయుడు, వైస్ ఎంపీపీ మంజు బాలాజీ, నాయకులు సతీష్‌యాదవ్, నారప్పరాజు, సుబ్బుయాదవ్, శ్రీహరిపురం యాదవ్, రమేష్, బాబు, రాజు, దేవా, అరుణాచలం, కృష్ణయ్య, నాగేంద్ర, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ కేంద్రాలను తనిఖీ చేసిన డీపీవో

విజయపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



మండలంలోని పన్నూరు దళితవాడ, జగన్నాథపురం చెత్త సేకరణ కేంద్రాలను డీపీవో సుధాకర్ శుక్రవారం తనికీ చేసి నిర్వహణ సక్రమంగా లేదని పంచాయతీ కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆలపాకం, క్షురికాపురం సచివాలయాన్ని తనిఖీ చేశారు. విజయపురం మండల పరిషత్ కార్యాలయంలో డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాలపై సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్ర, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మదరాసాల మనుగడపైశ్రద్ధ చూపాలి: హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



దేశంలో ఇస్లాం మతానికి సంబంధించిన మసీదులు, మదరాసాల మనుగడకు ముప్పు వాటిల్లిందని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల తరువాత రేహాన్ మాట్లాడుతూ నేడు ప్రభుత్వాలు మైనారిటి ముస్లింలకు వ్యతిరేకంగా చట్టాలు రూపొందించి అమలు చేయుటకు చర్యలు తీసుకున్నారన్నారు. అయితే పాలకుల కుటిల యత్నాలను ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ప్రతి ఒక్కరు నమాజు చదివే అలవాటు చేసుకోవాలన్నారు. అంతేకాకమదరాసాలపరిస్థితిఆందోళనకరంగా మారిందన్నారు. మన బిడ్డలను సామాజిక విద్యను అందించుటకు ప్రయత్నించాలని రేహాన్ పిలుపు నిచ్చారు.

## స్వామిఅమ్మవార్ల గ్రామోత్సవం

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 4 ప్రభాతవార్త :

ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శుక్రవారం స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీకాళహస్తిలో ప్రధాన ఉత్సవాల సందర్భంగా గ్రామోత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈనేపధ్యంలో శుక్రవారం సవారి ఉత్సవంలో పాల్గొని వచ్చిన స్వామి అమ్మవార్లను పానగల్,బిపి అగ్రహారం శ్రీరామనగర్ కాలనీల్లో ఊరేగింపు జరిపారు. తరువాత పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం కన్నుల పండువగా సాగింది. ఉత్సవంతోపాటు హరియాదవ్, దఫేదార్ రాజాల పర్యవేక్షణలో సాగింది.

## పాడి ఆవుల పథకాన్ని సద్వినియోగం చేసుకోండి..!

రామచంద్రాపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



రెండు పాడి ఆవుల యూనిట్ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కమ్మపల్లి పశువైద్యాధికారి డాక్టర్ జయకిషోర్ అన్నారు. శుక్రవారం రామచంద్రాపురంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆసక్తి కలిగిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాలలో పశుసంవర్ధకశాఖ సహాయకుల వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఎన్ఆర్ఈజిఎస్‌లో బహువాచక పశుగ్రాస పెంపకానికి నీటి వసతి కలిగిన పాడి రైతులు క్షేత్ర సహాయకుల వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## విలువలతో కూడిన విద్య ఉజ్వల భవిష్యత్తు

తిరుపతి విద్య, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



సంస్కృతి,సాంప్రదాయం,క్రమశిక్షణ వంటి విలువలతో కూడిన విద్య ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకమని సాహితీవేత, విశ్రాంత అధ్యాపకురాలు గంగవరం శ్రీదేవి అన్నారు. గౌతమ్ టాలెంట్ స్కూల్ 27వార్షికోత్సవం మహతి కళాక్షేత్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాహితీ వేత్త,విశ్రాంత అధ్యాపకరాలు గంగవరం శ్రీదేవి,గౌతమ్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసులు, శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో పురాతన నుంచి గురు శిష్యుల అనుబంధంకు చాలా విలువ ఉంది,అలాంటి గురు శిష్యుల సమ్మేళనం సాగిన విద్యాలయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జగజ్జీవన్‌రామ్ అధ్యయన కేంద్రాలు ఏర్పాటు చేయాలి

తిరుపతి విద్య, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



ఎస్వీయూలో మహాత్మ జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్,భారతదేశ మొట్ట మొదటి ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ అధ్యయన కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం వర్సిటీ రిజిస్ట్రార్ భూపతి నాయుడును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ స్కాలర్ షిప్ విభాగం అధ్యక్షులు మురళీకృష్ణ, మాదిక జనసైనం అధ్యక్షులు సుధాకర్, విద్యార్థి సంఘాల నాయకులు తిరుమలేష్, లోకేష్,ప్రసాద్, యుగంధర్,ప్రదీప్, పవన్కుమార్, మహేంద్ర నాయక్ పాల్గొన్నారు.

## టాలెంట్ హంట్ పరీక్షలో ప్రతిభ చాటిన విద్యార్థి

తిరుపతి విద్య, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



సిల్వర్ జోన్,న్యూఢిల్లీ సంస్థ నిర్వహిం చిన జాతీయస్థాయి టాలెంట్ హంట్ పరీక్ష నందు రాష్ట్ర స్థాయి టాపర్ గా తిరుపతి బాలాజీ కాలనీలో ఉన్న కేంబ్రిడ్జి హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి వాణి ప్రీతంకు లభించింది. ఇందుకు సంబంధించిన సర్టిఫికెట్స్, మెడల్స్‌ను శుక్రవారం స్కూల్ కరస్పాండెంట్ కల్పన, ఉపాధ్యాయు రాలు గుణపాటి శ్రీ లక్ష్మి ద్వారా అందుకున్నాడు. ఈ సందర్భంగా వాణీ ప్రీతం ను కుటుంబ సభ్యులు తోపాటు,అధ్యాపకులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## నేడు మహతిలో జగజ్జీవన్ రామ్ జయంతి

తిరుపతి విద్య, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



స్థానిక మహతి ఆడిటోరియం వేదికగా టీటీడీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం బాబు జగజ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో అధ్యాపకులు,ఉద్యోగులు శుక్రవారం కళాశాల ఆవరణలో ప్రత్యేక కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్రెడ్డి మాట్లాడుతూ సమతావాది,స్వతంత్ర పోరాట యోధుడు, హరిత విప్లవ ప్రదాత డాక్టర్ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్విమ్స్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ఆధ్వర్యంలో వర్కషాపు

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ఆధ్వర్యంలో మైయోఫేషియల్ నొప్పికి ట్రిగ్గర్ పాయింట్ థెరపీ అనే అంశంపై శుక్రవారం స్విమ్స్ శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు వర్క్‌షాపు నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలియజేశారు. అనంతరం ఫౌండర్, డైరెక్టర్ ఆఫ్ ఎనర్జీ ఫిజియో కేర్ అండ్ రిహాబ్ సెంటర్ చెన్నై నగరం నుంచి హాజరైన డాక్టర్ సురేష్ ఫ్రాన్కిన్ మాట్లాడుతూ చికిత్స అనేది కణజాలం అంతటా బిగుతు,నొప్పిని విడుదలచేసే సున్నితమైన స్థిరమైన మసాజ్ అని పేర్కొన్నారు. స్విమ్స్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అంగీకరించిన స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్.వి కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పెన్షనర్స్ డే : 25 మందికి సన్మానం

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తిలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘంచే శుక్రవారం పెన్షనర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 25 మంది ఉద్యోగులు 15 సంవత్సరాలు దాటిన సందర్భంగా సత్కరించారు. సంఘాధ్యక్షుడు బూడిదవాకం వెంకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు అతిధులు హాజరయ్యారు. ఈ సమావేశానికి చాగనం ట్రస్టుకు చెందిన చాగనం గౌరీ శంకరావు ముఖ్యఅతిధిగా హాజరై రిటైర్డ్ ఉద్యోగుల సేవా భావాన్ని కొనియాడారు. ఆయన రూ.50వేల విరాళాన్ని అధ్యక్షులువెంకయ్యకు అందించారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పెన్షనర్స్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. 12 పిఆర్‌సి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. పెండింగ్‌లో ఉన్న డిఏలను చెల్లించాలని నగదు రహిత వైద్యచికిత్సలను అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అవకాశం కల్పించాలని కోరారు. ఆనదపు పెన్షన్లు 10 నుంచి 15శాతం ఇవ్వాలని డిమాండ్‌చేసారు.

***25 మందికి సన్మానాలు:*** ఈ సందర్భంగా సభలో డి.వెంకట్రామయ్య, ఎం.కొదండయ్య, పి.శంకరమ్మ, టి.చెంగల్‌రాయులు, మూలిరెడ్డి నారాయణరెడ్డి, ఎం.డి. షర్భుద్దీన్, డి.బాల సుబ్రమణ్యం, ఎం.కరుణాకరన్, పి.విజయభాస్కరరావు, ఎస్ మునిరామయ్య, సివి జయంతి, పి.సుగుణమ్మ, ఎస్‌కె. షంషీర్ కె.వెంకటరమణ, టి.మునిరత్నం, సిహెచ్ సీతయ్య, డి.నవనీతరావు, ఎ.ఆర్.వెంకటరమణ, పి.సుబ్రమణ్యం, ఎన్.శ్రీనివాసులురెడ్డి, వి.చెంచుగోపాల్, సి.పయని, డి.చెంగల్రాయ నాయుడు, కె.యుగంధర్‌రాజు, జి.కొండయ్యలను సత్కరించారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఈ కార్యక్రమాల్లో సంఘానికి చెందిన జేఏసి చైర్మెన్ చెంచురత్నం యాదవ్ పురుషోత్తం గౌడ్,,పివి ప్రసాద్, వెంకటరమణయ్య, గురురాజారావు, జయరామనాయుడు, మహాబూబ్‌బాషా, చంద్రశేఖర్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు ,

# తిరుపతి డివిజన్

## నాదెండ్ల మనోహర్‌కు ఘన స్వాగతం

రేణిగుంట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. మంత్రికి స్వాగతం పలికిన వారిలో జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, రైల్వే కోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీధర్, జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ కోట వినుత, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు స్వాగతం పలికారు. విమానాశ్రయంలో జనసేన నియోజకవర్గం ఇన్చార్జ్ కోట వినుత, జనసేన నేతలు మంత్రికి ఎడ్ల బండి పై ధాన్యం బస్తాలు ఉన్న జ్ఞాపికను బహుకరించారు.

## రామాలయం శ్రీరామనవమికి ముస్తాబు

తిరుపతి(రవాణ),ఏప్రిల్ 4ప్రభాతవార్త:



తిరుపతినగరంలోని కాపువీధిలో పురాతన రామాలయం శ్రీరామనవమి ఉత్సవాలుక సిద్ధమవుతోంది. ఈ ఆలయ ంలో నిత్యపూజలు నిర్వహిస్తూ పిల్లలు పెద్దలు ప్రతిరోజూ రామనామ సంకీర్త నలతో భజనలు నిర్వహిస్తూ భక్తిభావాన్ని పెంపొందిస్తున్నారు. ఈ ఆలయంలో ప్రతి ఏడాది శ్రీరామనవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది నవమి ఉత్సవాలకు ఆలయాన్ని ముస్తాబుచేస్తున్నారు. స్థానిక ప్రజలతో పాటు రాయలసీమ రంగస్థలి కళాకారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ ఏడాది 11రోజులు శ్రీరామనవమి ఉత్సవాలు జరగనున్నాయని నిర్వహకులు గుండాల గోపీనాధరెడ్డి, కొట్టే సుబ్రమణ్యంరెడ్డి, ప్రభాకర్‌రనాయుడు , తొండమ నాటి సుబ్రమణ్యంరెడ్డి, హరిబాబురెడ్డి, కెవెన్ రాజా, గోపాల్, గూడూరు హరి, భక్తులు పాల్గొంటున్నారు.

## మంత్రికి నాదెండ్లకు కిరణ్‌రాయల్ స్వాగతం

తిరుపతి(రవాణ),ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



తిరుపతికి విచ్చేసిన రాష్ట్రపౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్‌కు జనసేనపార్టీ తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ ఆత్మీయ స్వాగతంపలికారు. ఆయన తిరుపతిజిల్లాలో పర్యటనకు రావడంతో కిరణ్‌రాయల్‌తో కొంతసేపు ముచ్చటించారు. పార్టీ కార్యక్రమాలపై చర్చించారు.

## గీతం పాఠశాలలో శ్రీరామనవమి వేడుకలు.

తిరుపతి విద్య,ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



స్థానిక భవానీ నగర్‌లో ఉన్న గీతం పాఠశాలలో ముందస్తుగా శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చెక్క భజనలు,కోలాటం అభినయించి పండుగ వాతావరణం నెలకొల్పారు. 8వ తరగతి చదువుతున్న చిన్మయి రామాయణం లోని ఘట్టాలను హావభావాలతో నృత్య రూపంలో అభినయించి అందరినీ అబ్బుర పరిచింది. ప్రిన్సిపల్ కిన్నెర శ్రీదేవి మాట్లాడుతూ ఈ అధునాతన యుగంలో విద్యార్థుల్లో విలువలను పెంపొందించడానికి, రామాయణ భారత పాఠ్యాంశాలను సిలబస్ లో చేర్చడం వల్ల విద్యార్థుల్లో సత్ప్రవర్తన పెంపొందించగలమన్నారు. అంతరించి పోతున్న చెక్కభజన,కోలాటం లాంటి సాంప్రదాయ నృత్యాలను నేర్పిస్తున్నా మన్నారు. పాఠశాల కరస్పాండెంట్ తమ్మినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులందరూ రాముని ఆదర్శంగా తీసుకొని తండ్రి మాటను జవదాటక,గురు భక్తి కల్గిన భారత పౌరులుగా ఎదగాలని కోరారు. పాఠశాల చైర్పర్సన్ పాలడుగు విజయ విద్యార్థులకు,ఉపాధ్యాయబృందానికి,తల్లిదండ్రులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సేవా సంస్థలకు రాస్ ఆదర్శం కావాలి : డీఎస్పీ

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



రాష్ట్రీయ సేవా సమితి (రాస్) సేవా నిలయంలో ముందస్తు శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళా పొదుపు సంఘాల కార్యక్రమంలో విధులను నిర్వహిస్తున్న సిబ్బంది సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో తిరుపతి, రేణిగుంట, పుత్తూరు, శ్రీ కాళహస్తి, తిరుత్తణి, చిన్న గొట్టిగల్లు బ్రాంచెస్ నుంచి సిబ్బంది రావడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మహిళా పోలీస్ డీఎస్పీ శ్రీలత హాజరై మాట్లాడారు. స్వచ్ఛంద సంస్థలకు ఆదర్శంగా రాస్ తన సేవలను నిస్వార్థంగా చేస్తున్నారని ప్రత్యేకించి మహిళలకు రాస్ అందిస్తున్న ఆర్థిక ఆరోగ్య, వృత్తి శిక్షణలు అందించడం, అలాగే ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఈ రోజు శ్రీరామ నవమి వేడుకలను అలాగే ఉగాది పురస్కారాలను అందించడం ఆనందంగా ఉందన్నారు. రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. వెంకటరత్నం మాట్లాడుతూ శ్రీరాముని జీవితం అందరికి ఆదర్శం కావాలని , సత్యం, ధర్మం, రాజ్యపాలన చేశారని ఎన్నికష్టాలు ఎదురవువచ్చిన ఎదురొడ్డి నిలబడి విజయం సాధించారని తెలిపారు. తదిపరి నడవలేని వారికి వీల్ ఛైర్ అందించడం అటు పిమ్మట వడపప్పు, పానకం అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రాస్ సంయుక్త కార్యదర్శి మమత, రాస్ అధికారులు బాలాజీరెడ్డి, రవి, వెంకటేష్, వాణి, నాగేశ్వర్, భార్గవి, వనజ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## అధిక రసాయనికాల వినియోగాన్ని అరికట్టాలి..!

చంద్రగిరి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



రైతులు అధిక రసాయనికాల వినియోగాన్ని అరికట్టాలని ఏపిఎస్‌ఓపిసిఏ గుంటూరు ఎక్స్‌టర్నల్ ఇన్‌స్పెక్టర్ డాక్టర్ రవి అన్నారు. మండల పరిధిలోని మిటపాళ్యం, తొండవాడ గ్రామాలలో శుక్రవారం తిరుపతి భూలక్ష్మి నేచురల్ ఎఫ్పీఓ ఆధ్వర్యంలో ఇండి-గ్యాప్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన ధృవీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పొలంలో అధిక రసానాలతో కూడిన ఎరువులను వినియోగించడం ద్వారా అనేక దుష్పలితాలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అంచెలంచెలుగా అధిక రసాయనాలు కలిగిన ఎరువుల వినియోగాన్ని నివారించాలన్నారు. మట్టి నమూనాలను సేకరించి పరీక్షల కోసం బెంగుళూరుకు పంపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏవాల్యుఏటర్ కె.మునిశేఖర్, ఏడిఎ మనోహర్‌బాబు, చంద్రగిరి ఏఓ విజయభాస్కర్, రేణిగుంట ఏఓ సునీల్, యర్రావారిపాళ్యం ఏఓ ఖాదర్ భాషా, టిఎ సుధ, విఎఎలు సుధ, హర్షిత, ధనశేఖర్, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయాన్నే సాగుచేయండి : డిపిఎం షణ్ముగం

రామచంద్రాపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



రైతులు ప్రకృతి వ్యవసాయాన్నే సాగుచేయాలని డిపిఎం షణ్ముగం అన్నారు. శుక్రవారం వెలుగు కార్యాలయంలో ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ అవగాహనా సదస్సును రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి స్థాయిలో రసాయనిక ఎరువుల వినియోగానికి స్వస్తి పలకాలన్నారు. ప్రకృతిలో లభించే ఆవు పేడ, ఆకులు, గో మూత్రము, కషాయాలతో పంటలు సాగు చేయాలన్నారు. తద్వారా భూమి ఆరోగ్యంతో పాటు ప్రజలు సైతం ఆరోగ్యంగా వుంటారని అన్నారు. ఏటిఎం, ఏ గ్రేడ్ మోడల్, సూర్య మండలం, పెరటి తోటలు వంటి పంటలను సాగు చేస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ డిపిఎం పట్టాభిరెడ్డి, ఎంపిడిఓ ఇందిర, ఏఓ స్రవంతి, ఏపిఎం గురుమూర్తి, పశువైద్యాధికారి డాక్టర్ జయకిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ఉద్యోగులు పనిచేస్తూ... ప్రజలకు సేవ చేయాలి

-పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

వెంకటగిరి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: ఉద్యోగులు క్షేత్రస్థాయిలో పనిచేస్తూ.. ప్రజలకు సేవ చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెళ్ల మనోహర్ తెలిపారు. వెంకటగిరి మండలం యాతలూరు గ్రామంలో ఆయన రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలని తెలిపారు. ఉద్యోగుల పనితీరు మెరుగు పరచుకోవాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు గ్రామాల్లో తిరగాలని సూచించారు. పాపమాంబాపురం గ్రామంలో సరుకులు పంపిణీ చేసేందుకు డీలర్ లేదని వీఆర్ఏ దగ్గర పంపిణీ చేస్తున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. వెంటనే డీలర్లు మార్చాలని, గత ప్రభుత్వం తనకు ఉన్న రేషన్ కార్డు రద్దు చేసిందని ఇప్పించాలని మంత్రిని, ఓ రైతు కోరగా వారంలో ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని జెసి శుభం బాన్సాల్ మంత్రి ఆదేశించారు. అటవీ భూమిని సాగు చేసుకుంటుంటే అటవీశాఖ వారు వచ్చే అడ్డుకుంటున్నారని మంత్రికి


అధికారులకు సూచనలు ఇస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. అటవీశాఖ అధికారులకు అధికారాలు ఎక్కువ ఉన్నాయని తెలిపారు. ఈ విషయమై విచారించి న్యాయం చేస్తామని చెప్పారు. వాలంటీర్ వ్యవస్థపై ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. నిరుద్యోగులు అందరికీ ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పిఫోర్ ద్వారా అందరికీ ఉపాధి కల్పిస్తామని తెలిపారు. నిరుద్యోగ సమస్య లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక చొరవ చూపిస్తున్నట్లు చెప్పారు. పలు సమస్యలను గ్రామస్తులు తెలియజేయగా పరిష్కరిస్తామని తెలిపారు. సమావేశంలో తిరుపతి ఎమ్మెల్యే ఆర్ ఆరణి శ్రీనివాసులు, జెసి, సబ్ కలెక్టర్ రాఘవేందర్ మేన తదితరులు పాల్గొన్నారు.

## విజన్ 2047 కోసం ప్రతి శాస్త్రవేత్త పని చేయాలి



వెంకటగిరి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: ప్రతి శాస్త్రవేత్త విజన్ 2407 పనిచేయాలని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యానవన యూనివర్సిటీ విస్తరణ అధికారి డాక్టర్ బి జె రాజులు తెలిపారు. వెంకటగిరిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఎనిమిదోవ శాస్త్రీయ సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శాస్త్రవేత్త విజంత పని చేయాలని సూచించారు. 2047 స్వర్ణాంధ్ర కోసం కృషియాలని తెలిపారు. ఉద్యానవన సాగులో డ్రోన్స్ వినియోగించాలని తెలిపారు. పి 4 పై అందరూ దృష్టిసాదించాలని కోరారు. వేడి ప్రాంతాల్లో పంటల సాగు పై ప్రత్యేక అధ్యయనం చేయాలని సూచించారు. ఇంకా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ నాగార్జున సాగర్, పశుసంవర్ధక శాఖ ఏడి స్వామి బాబు, నిమ్మ పరిశోధన కేంద్రం అధిపతి శ్యాంసుందర్ రెడ్డి, సిడిపిఓ శంషాబాద్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి ఆనంద రెడ్డి, శాస్త్రవేత్తలు తనుజ శివ రాము, విజయ్ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు గంగ కాలువలో వృద్ధుని మృతదేహం!

బాలాయపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: కోటంబేడు గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్న తెలుగు కాలువలో వెంకట రమణయ్య (50) అనే వృద్ధుని శవంను గ్రామస్తులు గుర్తించారు. కోటంబేడు గ్రామానికి చెందిన వెంకట్ రమణయ్య అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంకటరమణయ్య శవాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం పంపించి ఎస్సై కె.గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యాను అందించాలి



వెంకటగిరిరూరల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: విద్యార్థులకు చిన్న వయస్సు నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యావిధానం అందిస్తే, వారు తర్వాత మంచి ప్రయోజకులు అవుతారని మండల విద్యశాఖ అధికారి బాబయ్య అన్నారు. శుక్రవారం తొలుమిట్ట ప్రాథమిక పాఠశాలలో ప్రాధానోపాధ్యాయుడు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సంతో పాటు సరస్వతి పూజ నిర్వహించారు. విద్యార్ధులకు అటలు పాటలు పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సహ బహుతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాదానోపాధ్యాయురాలు వి.స్వర్ణలక్ష్మి, విశ్రాంత ఉపాధ్యాయులు పునుగోటి సుబ్రమణ్యం, మాడ వేణుగోపాల్, ఎస్ఎంసి చైర్మేన్ దొంతు ఈశ్వరమ్మ, పాఠశాల సహో ఉపాధ్యాయులు కె.నాగరత్నమ్మ, పి.రామకృష్ణ కుమారి, గీత విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## షుగర్, బిపిలకు ఉచిత వైద్యం

వెంకటగిరిరూరల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: ప్రపంచ ఆర్యోగ దినోత్సం సందర్భంగా పట్టణంలోని విజయ నర్సింగ్ హోమ్ మరియు దయాబెటిస్ కేర్ సెంటర్ నందు పేద ప్రజలకు ఉచిత వైద్యం ఏర్పాటు చేస్తున్నట్లు ఆసుపత్రి ప్రముఖ వైద్యులు జివి రమణయ్య శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ 7వ తేది ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు ఉచితంగా బి.పి మరియు షుగర్ వ్యాధి నిర్ధారణ పరిక్షలు ఉచితంగా చేసి మందులు కూడా పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నేటి నుంచి సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



కోట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: గూడలి త్రివేణి సంగమం స్వర్ణముఖి నది ఒడ్డున ఉంది. త్రేతా యుగంలో అష్టముని కన్యాకుమారికి వెళుతూ మార్గం మధ్యలో సంధ్యావందనం ఆచరించాల్సి వచ్చింది. గూడలి సమీపంలో ఉన్న ఈ స్వర్ణముఖి నదిలో రుద్రాక్షని వదిలేశారు. దీంతో రుద్రాక్ష శివలింగంగా తయారైంది. అది భక్తులకు దొరకడంతో ఆలయాన్ని నిర్మించారు. ఆ తర్వాత ఆ కాలంనాటి రాజులు శిల్పకళాసంపదతో ఆలయాన్ని అభివృద్ధి చేశారు. దాతలు కూడా ముందుకు వచ్చి పలు వసతులు కల్పించారు. ప్రతి ఏడాది చైత్ర మాసంలో పదిరోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు పలు జిల్లాల నుంచి భక్తులు విచ్చేసి మొక్కులు తీర్చుకుంటారు. ఈ క్రమంలో నేటి నుంచి సంగమేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు.

## నిర్వాసితుల ధ్రువపత్రాలు పరిశీలన



కోట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: కోట మండలం కొత్తపట్నం పంచాయతీలోని చెన్నై-బెంగళూరు కోస్టల్ కారిడార్‌కు సంబంధించిన ప్రభుత్వ భూములు సాగులో ఉన్న నిర్వాసితులకు చెందిన ధ్రువపత్రాలను శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.జయజయరావు పర్యవేక్షణలో అధికారులు పరిశీలించారు. కొత్తపట్నం పంచాయతీలో భూములకు సంబంధించి నిర్వాసి తులకు పరిహారం ఇవ్వనున్న నేపథ్యంలో మరోసారి ఈ రికార్డులను పరిశీలించారు.

## ఎన్‌బికెఆర్ అధ్యాపకురాలికి డాక్టరేట్



కోట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న యరమల శ్రావణికి అన్నాయూనివర్సిటీ రీజినల్ క్యాంప్ కోయంబత్తూరు వారు డాక్టరేట్ ప్రదానం చేశారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి చెప్పారు. ఆ మేరకు శుక్రవారం డాక్టరేట్ అందుకున్న శ్రావణిని డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి అభినందించారు. ఆమె 'ఇన్విస్టిగేషన్ ఆన్‌ది క్యారెక్టర్ స్టిక్స్ ఆఫ్ రేర్ ఎర్త్ మెట్ సీరియం ఆక్సైడ్ డోప్ట్ జిర్కోనియా టఫ్ అండ్ అల్యూమినా సిరామిక్ కాంపోజిట్స్' అనే అంశంపై పరిశోధన చేసినట్లు తెలిపారు. తాను సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్‌కె.రాజా, డాక్టర్ పిగణేశన్, డాక్టర్ మోహన్‌వేల్‌లు భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, చెన్నై వారి పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు డాక్టర్ లభించిందని తెలిపారు. అలాగే మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ విక్రమ్‌కుమార్, డాక్టర్ శ్రీనివాసులు తదితరులు ఆమెను అభినందించారు.

## పసుపులేటి సేవలు నిరంతరం కొనసాగుతాయి



కోట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: ప్రగతి విద్యాసంస్థల ఛైర్మన్ పసుపులేటి కిషోర్ తండ్రి పసుపులేటి మనోహర్ 15వ వర్ధంతి సందర్భంగా కోటలో శుక్రవారం పసుపులేటి ఛారిటబుల్ ట్రస్టు తరపున 15 మంది పేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు వంతున పసుపులేటి కిషోర్ తనయుడు పసుపులేటి నిహాల్ మనోహర్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఛైర్మన్ పసుపులేటి కిషోర్ మాట్లాడుతూ పసుపులేటి ఛారిటబుల్ ట్రస్టు ద్వారా గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేశామని, భవిష్యత్తులోనూ ఈ కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు.

## ఆదిశంకరలో వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట



గూడూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: విద్యార్థులు దైవ భక్తితో పాటు దేశ భక్తిని కలిగి ఉండాలని విష్ణు ప్రగ్న తీర్థస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా నిర్మించిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఆయన చేతులమీదుగా ప్రారంభించారు. ప్రసన్న వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ఆలయంలో ప్రతిష్టాపిం చారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పూర్ణాహుతి, ధ్వజస్థంభ స్థాపన, కుంభాభిషేకం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజయానికి ప్రయత్నం ఎంత ముఖ్యమో, దైవ వరం అంతే ముఖ్యమన్నారు. విద్యార్థులు దైవ భక్తితోపాటు దేశ భక్తిని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ వంకీ పెంచలయ్య, వైస్ ఛైర్ పర్సన్, వంకీ అనూష, వంకీ అరవింద, వంకీ ఐశ్వర్య, కళాశాల డైరెక్టర్ రాజా మురగదాస్, ఏఓ జె. రామయ్య, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏడాదిలో ఒక్కరోజు...ఊరందూరుకు స్వామి అమ్మవార్లు

-స్వామి పల్లకిని మోసిన ఎంఎల్ఏ

శ్రీకాళహస్తిరూరల్,ఏప్రిల్ 4 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన సోమాస్కందమూర్తి ఏడాదిలో ఒక్కరోజు ఒక్కొక్క ప్రాంతానికి వెళ్ళటం ఆనవాయితిగా వస్తుంది. ఈనేపథ్యంలో శుక్రవారం స్వామి అమ్మవార్లు అంగరంగ వైభవంగా ఊరందూరు గ్రామానికి వెళ్లారు. ఈ ఉత్సవాన్ని సవారి ఉత్సవం అంటారు. ఉదయం ఆలయంలోని అలంకారమండపంలోస్వామి అమ్మవార్లను అలంకార గురుకుల్స్ రాజేష్,సూరి గురుకుల్స్ ముస్తాబు చేసారు. బోయిలు మోసుకుంటూ మేళతాళాలు మంగళవాయిద్యాలతో పానగల్ మీదుగా ఊరందూరు గ్రామానికి బయలుదేరారు. ఆలయంలో ఇఓ బాపిరెడ్డి, డెప్యూటి ఇఓ కృష్ణారెడ్డిలు పూజలుజరపగా ఉత్సవంతోపాటు టెంపుల్ఇ న్సె పెక్టర్ సుదర్శనం నాయుడు వవెంటరాగా పెంకుల పాడు,విశాలాక్ష్మమ్మ కాలనీలో పూజలు అందుకుంటూ ఊరందూరు గ్రామానికి చేరారు.



ఊరేగింపు జరిపారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి ఆలయానికి సంబంధించిన మరమ్మతులు ఆధునీకరణ గురించి వివరించారు. చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను నభూతో అన్నట్లు జరపాలని సూచించారు.

**నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో పూజలు:**

శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఊరందూరు గ్రామానికి రావటం నీలకంఠేశ్వరునికి ఇచ్చిన వరం మేరకు ఇక్కడకు వచ్చి దర్శనం ఇవ్వటం ఆనవాయితి. ఉదయం స్వామి అమ్మవార్లను ఆలయంలో ప్రతిష్టించి స్థానిక అర్చకులు జనార్ధన్ శర్మ సారథ్యంలో శ్రీకాళహస్తీశ్వ రాలయానికి చెందిన రాజేష్,దక్షిణామూర్తి,కరుణాకర్ గురుకల్ తదితరులు అభిషేకాలు జరిపారు.స్వామిఅ మ్మవార్లకు షోడషాభిషేకాలు జరిపారు.తరువాత గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామోత్సవంలో ఓ వైపు శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి, మరో వైపు వారి కుటుంబానికి చెందిన తులసీరాములు మోసు కుంటూ

## రేపు శ్రీరామనవమి ఆస్థానం



తిరుమల,ఏప్రిల్ 4 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలలో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. రేపు ఆలయంలో శ్రీరామ నవమి ఆస్థానం, 7న శ్రీరామపట్టాభిషేకం మహోత్సవాలు వేడుకగా నిర్వహిం చనున్నారు. ఆదివారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగ నాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్ర మూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం జరిపిస్తారు. రేపు సాయంత్రం6.30గంటల నుండి 8గంటలవరకు హనుమంతవాహనసేవ జరగనుంది. ఆ తరువాత రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారువాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది.

## స్వామివారిసేవలో సినీనటి పూజాహెగ్డే



తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి: చాలా రోజుల తరువాత తన కుటుంబంతో కలసి తిరుమలకు రావడం,దేవుని దర్శనం బాగా జరిగిందని సినీనటి పూజాహెగ్డే ఆనందం వ్యక్తం చేశారు., ఆలయం వెలుపల ఆమెను చూడటానికి, సెల్ఫీలకు అభిమానులు ఉత్సాహం చూపారు.

## ఆ వ్యవహారంలో జోక్యం చేసుకోలేం

**-అర్చకుడు శ్రీనివాస దీక్షితులుకు హైకోర్టు షాక్**



తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి: పెద్దింటికుటుంబంలో ఒకడైన శ్రీనివాసదీక్షితులు పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టు తిరస్కరించింది. టిటిడిలో ఆలయ పరిపాలన పరమైన అంశాల్లో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. తిరుపతి లోని గోవిందరాజస్వామి ఆలయంలో ప్రధాన అర్చకుడి నుండి తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడిగా బదిలీ చేయాలని కోరుతూ పెద్దింటి శ్రీనివాస దీక్షితులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం విచారణ జరిగింది. దీక్షితులు పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. ఆలయ పరిపాలన అంశాల్లోతాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేస్తూ, ఎక్కడ విధులు కేటాయిస్తే అక్కడ విధులు నిర్వర్తించాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. ఈ తీర్పు టిటిడికి మద్దతుగా వెలువడటంతో భారీ ఊరట లభించింది.

## శ్రీరామలో ఘనంగా ఆవిష్కర్-2025

తిరుపతి విద్య, ఏప్రిల్ 4 ప్రభాత వార్త : స్థానిక కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్‌లో శుక్రవారం జాతీయ స్థాయి సాంకేతిక సదస్సుఆవిష్కర్-2025ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జేఎన్టీయూ పరిధిలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన సివిల్,ఈఈఈ,ఈసీఈ, మెకానికల్, సీఎస్ఈ, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, సైన్స్,మేనేజ్మెంట్ చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.ఎన్ఎర్ఎల్ సైంటిస్ట్ మునిరాజ హాజరై శాస్త్ర సాంకేతికరంగంలో జరుగుతున్న మార్పులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ మన్నెం రామిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ పరిశోధనలకు కళాశాలలో అన్ని వనరులు అందుబాటులో ఉన్నాయని,వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.క్విజ్లో పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులు అతిథులు బహుమతులను ప్రదానం చేశారు. కళాశాల సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్నెం అరవింద్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పుత్తూరులో ఘనంగా ఘన స్వర నివాళి కార్యక్రమం



పుత్తూరురూరల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గీతామందిరంలో శుక్రవారం సాయంత్రం శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణప్రసాద్ వైకుంఠ ప్రాప్తి పొందిన సందర్భంగా శ్రీ గీతాసేవా సమాజం ఆధ్వర్యంలో సుభాషిణి ఆస్పత్రి సౌజన్యంతో రేణుక, నాగభూషణం వారి బృందంచే అన్నమయ్య సంకీర్తనలతో ఘన స్వర నివాళి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ అన్నమయ్య సంకీర్తనలతో శ్రీగరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ ఎంతో ప్రాచుర్యం పొందారన్నారు. ఆయన టీటీడీలో ఎన్నో వేల పాటలు పాడారన్నారు. ఆయనకు పుత్తూరులో ఘన స్వర నివాళి కార్యక్రమం పేరిట కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీధర్‌రాజు, సుభాషిణి, శ్రీనివాసులు, గీతా సేవా సమాజం సభ్యులు పాల్గొన్నారు.

## గాజుల మండ్యం ఎస్సైకు తృటిలో తప్పిన ప్రమాదం

రేణిగుంట,ఏప్రిల్ 4 ప్రభాతవార్త: రేణిగుంట మండలం గాజుల మండ్యం ఎస్సై సుధాకర్‌కు శుక్రవారం రాత్రి తృటిలో ప్రమాదం తప్పింది. మర్రిగుంట క్రాస్ వద్ద విధి నిర్వహణలో ఉన్న ఎస్సై సుధాకర్‌పైకి నాయుడుపేట నుండి వస్తున్న కారు వేగంగా దూసుకు వచ్చింది. ఇంతలో మరో ఇనోవా కారు అడ్డం రావడంతో కారు ఇన్నోవాను ఢీకొంది. ఈ ప్రమాదంలో రెండు కార్లు దెబ్బతిన్నాయి. అయితే ఎస్సై సుధాకర్ తృటిలో ప్రమాదం నుండి బయటపడ్డారు. గాజుల మండ్యం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# గూడూరు డివిజన్

## ఇంట్లో మహిళ ఆత్మహత్య!



చిల్లకూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: మండల పరిధిలోని చింతవరం గ్రామంలో శుక్రవారం వల్లూరు పద్మావతి (26) మహిళ ఇంట్లో ఉరేసుకొని మృతి చెందినట్లు తెలిసింది. పోలీసుల వివరాల మేరకు పద్మావతి ఇంట్లో కుటుంబ కలహాలతో ఉరేసుకుని వచ్చినట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకొన్న చిల్లకూరు ఎస్సై సురేష్ బాబు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టార్టం నిమిత్తం గూడూరు ప్రాంతంలో తరలించారు. పూర్తి వివరాలు దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## వక్ఫ్ సవరణల బిల్లుకు నిరసన తెలిపిన సిపిఎం



గూడూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా తిరుపతి జిల్లా గూడూరులో శుక్రవారం జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు గూడూరులో పట్టణంలోని జామియా మజిద్ (పెద్ద మజీద్) అలాగే నూర్ మజీద్ (చిన్న మజీద్)ల వద్ద సిపియం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మజీద్‌ల వద్ద ముస్లిం సోదరులకు కరపత్రాలు అందజేసి నిరసన తెలియజేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ ఈ చట్టం ఆస్తులు కబ్జా చేయడానికి తప్ప ఆస్తులు అభివృద్ధికి కాదని ఈ బిల్లును లౌకిక పార్టీలుగా చెప్పుకునే టిడిపి, జనసేనతో సహా మరికొన్ని పార్టీలు తమ ప్రయోజనాలకై బలపరచడంతో నిన్న ఈ బిల్లు ఆమోదం పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, గూడూరు సిపిఎం సీనియర్ నాయకులు టి.వెంకటరామి రెడ్డి, గూడూరు సి.పి.యం. పార్టీ ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జోగి శివకుమార్, నాయకులు బి.వి. రమణయ్య, పామంజి మణి, బి. చంద్రయ్య, బి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పాదపూజ మహోత్సవం



గూడూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు తల్లిదండ్రులకి పాదపూజా మహోత్సవం వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు తల్లిదండ్రులకి పాదపూజ చేసి, తల్లిదండ్రుల దగ్గర ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శివకుమార్‌రెడ్డి మాట్లాడుతూ మన సనాతన ధర్మంలో పాదపూజ, పాద నమస్కారం తల్లిదండ్రుల చుట్టు ప్రదక్షిణలు చేయడం గొప్ప విశిష్టత కలిగిన మహాకార్యం అన్నారు. ఈ కార్యక్రమ ంలో ఉపాధ్యాయులు మస్తాన్ బీ, సుప్రజ, రజిని, భవాని, సుప్రియ,నసీరా, యామిని, ధనశ్రీ, ఝాన్సీ, సమ్రిన్, హరిత, ఉమ, జ్యోతి,శ్రీహరి, రఫీ, రాఘవయ్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు అస్వస్థత



చిల్లకూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని డానియల్ చిల్డ్రన్స్ హోమ్ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయింది. 11 మంది విద్యార్థులు అస్వస్థత గురవడంతో చిల్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించారు. విద్యార్థులు గత రాత్రి బయట నుంచి తెచ్చిన బిర్యానీని ఉదయాన్నే అల్పాహారంగా తిని, రాత్రి భోజనంలో మిగిలిన బిర్యానీని ఉదయాన్నే విద్యార్థులకు అల్పాహారం కింద నిర్వాహకులు వడ్డించారు. ఈ సంఘటన జరిగిన వెంటనే గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్‌తో పాటు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మొహబూబి, రూరల్ సిఐ కిశోర్ బాబు సంఘటనా స్థలానికి చేరుకుని హాస్టల్ వార్డెన్‌ను విజేంద్ర కుమార్‌ను అరెస్టు చేసి కేసు నమోదు చేసారు. డానియల్ చిల్డ్రన్స్ హోమ్‌కు ఎలాంటి అనుమతులు లేవు. జరిగిన సంఘటన ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా పరిశీలించారు. మెరుగైన వైద్యం కోసం నలుగురు విద్యార్థులను గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోనే దేశాభివృద్ధి




వెంకటగిరి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతోనే అభివృద్ధి సాధ్యమని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు తెలిపారు. పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈనెల 6న భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 14న పార్టీ కార్యాలయంలో నిర్వహించే అంబేద్కర్ జయంతి వేడుకలకు నాయకులు, కార్యకర్తలు విరివిగా హాజరుకావాలని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు దామ గురుప్రసాద్, యోగేశ్వర్ నాయుడు, పాల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓపై ఫిర్యాదు చేసిన ఎంపీటీసీ



వెంకటగిరి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : వెంకటగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోటేశ్వరరావుపై జిల్లా జడ్పీ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మకు పారవోలు ఎంపీటీసీ పుల్లూరు శ్రీదేవి వైసీపీ నేతలు ఫిర్యాదు చేశారు. గత నెలలో 29వ తేదిన జరిగిన సర్వసభ సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న పారవోలు సెగ్మెంట్ ఎంపీటీసీ పుల్లూరు శ్రీదేవి తనకు కేటాయించిన స్థానం నుండి అవమానపరిచి పోలీసులు చేత బయటనెట్టి వేయించారని తెలిపారు. ఆయనపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని జడ్పీ ఛైర్ పర్సన్ అరుణమ్మ ఎంపీటీసీకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సదాశివరెడ్డి, తిరుమలరావు ఉన్నారు.

## విద్యార్థులకు కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ సహాయం



కుప్పం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: కుప్పం బిసిఎన్ విద్యాసంస్థల ఛైర్మన్ బిసి నాగరాజ్, వైస్ ఛైర్మన్ డాక్టర్ సునీల్‌రాజ్‌లు మరోమారు తమ ధాతృత్వాన్ని చాటుకున్నారు. కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో బి.టెక్ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు లోకేష్, చందు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బెంగళూరులోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరి వైద్య ఖర్చులకు దాదాపు ఆరు లక్షల దాకా వ్యయం అయింది. దీంతో విద్యార్థులను ఆదుకునేందుకు కుప్పం బిసిఎన్ విద్యాసంస్థల ఛైర్మన్ బిసి నాగరాజ్, వైస్ ఛైర్మన్ సునీల్‌రాజ్‌లు ముందుకు వచ్చారు. కళాశాల మేనేజ్‌మెంట్, విద్యార్థులు, అధ్యాపకుల తరపున రూ 1,70,225లు విద్యార్థులకు ఇవ్వాలని నిర్ణయించారు. లోకేష్‌కు 1లక్ష,చందుకు రూ70వేల వంతున విద్యార్థుల తల్లిదండ్రులకు చెక్కులను అందించారు.విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కరన్, ఆర్అండ్‌డి డైరెక్టర్ డాక్టర్ కోదండరామయ్య, హెచ్ఓడిలు,పిఆర్వో ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టండి : కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని కమిషనర్ ఎన్. మౌర్య పేర్కొన్నారు. అలాగే శ్మశాన వాటికలను శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం బాలాజి కాలని లోని శ్మశాన వాటికను, బాలాజి కాలని, ఎల్.ఐ.సి.రోడ్డు, సంస్కృత విద్యాపీఠం, రిజర్వాయర్ కాలని తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేష్, నరసింహ ఆచారి, హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని శ్మశాన వాటికలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అన్ని ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందని ఫిర్యాదులు వస్తున్నాయి పరిష్కరించాలని వెటర్నరీ అధికారిని ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. మధు, ఏసిపి బాలాజి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

**CHANGE OF NAME**

I. **GALI ANNAPOORNA** (Old Name), W/o GALI KANNAIAH NAIDU, R/at DNo.6-8-1109, Bhanu mathi Heights, NGO's Colony, Tirupati Dist.A.P. I have changed my name to **GALI ANNAPURNA.** Henceforth I will be known as **GALI ANNAPURNA** (New Name).

I. **PADARI MAHESWARA REDDY** (Old Name), S/o PADARI SUBRAMANYAM REDDY, R/at D.No: 1-69/B, Kopparavandlapalli, Perumallapalli, Tirupai Dist.A.P., I have changed my name to **PADIRI MAHESWARA REDDY.** Henceforth I will be known as **PADIRI MAHESWARA REDDY** (New Name).

**పుత్తూరు పురపాలక సంఘము,పుత్తూరు**

ఆర్.ఓ.సి.నెం.1957/ఇ1/2020 తేది : 04-04-2025

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు**

పుత్తూరు పురపాలక సంఘము నందు 15th Finance Commission Grants నుండి ఒక్క పనికిగాను (టెండరు నిట్ నెం.60/2024-25) అర్హతలు కలిగినవారు నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది. సదరు పనులకు సంబంధించిన పూర్తి వివరములు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నందు చూడవలెను. http://tender.apeprocurement.gov.in

**కమిషనరు, పుత్తూరు పురపాలక సంఘం**